ప్రజాతీర్పునకు పట్టింపేదీ..?

- ప్రభుత్వ పథకాల పంపిణీలో ప్రజాప్రతినిధులకు స్థానమెక్కడ?
- ప్రోటోకాల్ పాటించని కాంగ్రెస్ ప్రభుత్వ యంత్రాంగం
- ప్రజాపాలనలో ప్రజాతీర్పు అపహాస్యం
- విలేకరుల సమావేశంలో మురుకుంట్ల అరవింద్‌శర్మ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మురుకుంట్ల అరవింద్‌శర్మ, బీఆర్ఎస్ శ్రేణులు

ఆర్కేపురం, జూలై 16: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్య విలువలు అడుగంటి పోతున్నాయని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఖిల్లా మైసమ్మ దేవాలయం ఆవరణంలో ఆషాఢ మాస బోనాల దశాబ్ది ఉత్సవాల-2024 చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ పాటించకుండా చెక్కులు పంపిణీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం గ్రీన్‌హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరవింద్‌శర్మ మాట్లాడారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు మంత్రిగా సేవలందించిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని కాంగ్రెస్ నాయకులు అవమానించారని, ప్రోటోకాల్ పాటించకుండా ప్రజాస్వామ్యంలో ఓటమి పాలైన కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని ప్రభుత్వ కార్యక్రమాల్లో వేదికపైకి పిలిచి చెక్కులు పంపిణీ చేయడం సిగ్గుచేటని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఎమ్మెల్యేకు దక్కే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. నిరుద్యోగులంతా రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే.. ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని.. రాష్ట్రంలో నిరంకుశ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని.. సరైన సమయంలో ప్రజలే కర్రు కాల్చి వాత పెడుతారని తెలిపారు. అధికారంలోకి రావడం కోసం అమలు కాని హామీలు ఇచ్చి.. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. 14ఏండ్ల పోరాటం చేసి సాధించిన తెలంగాణను 10ఏండ్ల కేసీఆర్ పాలనలో సందనస్పష్టించి దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దిన ఘటన బీఆర్ఎస్ పార్టీదేనని గుర్తుచేశారు. మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తయారు చేయాలనే సంకల్పంతో వేలాది ఐటీ కంపెనీలను తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న సబితాఇంద్రారెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అవాకులు చవాకులు పెలితే ఉరుకునేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు లక్ష్మినర్సింహారెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ సురకంటి అర్జున్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, నియోజకవర్గ ఉద్యమకారుల కన్వీనర్ న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఆకుల అరవింద్ కుమార్, కొండ్ర శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, వెంకటేశ్, బడంగ్‌పేట్ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

శ్రీమారుతినగర్ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ తదితరులు

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి

బడంగ్‌పేట, జూలై 16: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీమారుతి నగర్ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ ఆధ్వర్యంలో కాలనీవాసులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల సమస్యలు ఉన్నాయని.. తాగునీటి పైపులైన్ పనులు పూర్తయినా కూడా నీటి సరఫరా చేయడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ బడంగ్‌పేట మున్సిపల్ కమిషన్‌తో మాట్లాడి.. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశాలు జారీచేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో శ్రీమారుతినగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు నరేశ్, తిరుపతయ్య, వేణు తదితరులు ఉన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 16: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) ఏడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 23 నుంచి, బీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 13 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

రీవాల్యూయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ, బీపీఈడీ, డీపీఈడీ మొదటి, మూడో సెమిస్టర్ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osm ania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

బీటీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మేయర్ చిగిరింత పారిజాత

బీటీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

బడంగ్‌పేట, జూలై 16: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీమారుతి నగర్‌లో బీటీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్‌తో కలిసి మేయర్ చిగిరింత పారిజాత పరిశీలించారు. కొంత కాలం నుంచి రోడ్డు అధ్వానంగా ఉందని కాలనీవాసులు ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు చేయాలని ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని.. అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, ప్రదీప్, తిరుపతయ్య, తదితరులు

అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట

సుభాష్ చంద్రబోస్‌నగర్ కాలనీలో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్ బి.యశోద, ఏఎల్ఎంఎస్‌సీ కమిటీ సభ్యులు తదితరులు

బడంగ్‌పేట, జూలై 16: చిన్నారులను అంగన్‌వాడీలో చేర్పించి.. వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని అంగన్‌వాడీ టీచర్ బి.యశోద తెలిపారు. సరూర్‌నగర్ మండల పరిధిలోని సుభాష్ చంద్రబోస్‌నగర్ కాలనీలో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 15 నుంచి 20 వరకు రెండున్నరేండ్ల నుంచి ఐదున్నరేండ్ల పిల్లలను అంగన్‌వాడీ బడిలో చేర్పించాలని సుభాస్‌చంద్రబోస్ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏఎల్ఎంఎస్‌సీ కమిటీ సమావేశం నిర్వహించి, సభ్యులతో మాట్లాడారు. తమ పిల్లలను అంగన్‌వాడీకి పంపించాలని తల్లిదండ్రులకు సూచించి.. ఇంటింటికీ తిరిగి చిన్నారుల పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పిల్లలకు పౌష్టికాహారంతో పాటు అవసరమైన ఆట వస్తువులు, దుస్తులు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎంఎస్‌సీ కమిటీ సభ్యులు సూర్య ప్రకాశ్ రావు, మమత, అర్చన, శోభ, అరుణ, సువర్ణ, బాబు, కాలనీవాసులు, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణులు, బాలింతలు తదితరులు ఉన్నారు.

విద్యార్థి వ్యతిరేక విధానాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, రీఎంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ పీడీఎస్‌యూ గ్రేటర్ అధ్యక్షుడు మంద నవీన్ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ నుంచి మూసారాంబాగ్ చౌరస్తా వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు యశ్వంత్, గణేశ్, శ్రీనిధి, పూజ, లత, విద్యార్థులు పాల్గొన్నారు. – మలక్‌పేట

ఆర్థిక సాయం

కందుకూరు, జూలై 16: కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామానికి చెందిన గోపాల్‌దాస్ అంజయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆనేగౌని దామోదర్ గౌడ్ మంగళవారం మృతుడి నివాసానికి వెళ్లి అంజయ్య భార్య యాదమ్మకు రూ.7,500 అందజేశారు.

రూ.1.20 లక్షల వస్తువులు విరాళం

ఎల్బీనగర్ అనాథ విద్యార్థి గృహ 110 మంది విద్యార్థులకు రూ.1.20లక్షల విలువ గల స్కూల్, కాలేజీ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్, సర్టిఫికెట్ల ఫైల్స్, బుక్స్, స్టేషనరీ, స్నాక్స్ విరాళంగా అందజేస్తున్న కాచిగూడలోని వాసవి విద్యార్థిని వసతి గృహ అధ్యక్షురాలు చిగుళ్లపల్లి ఝాన్సీలక్ష్మి, కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్, మీలా నిర్మల, ఆకుల శైలజవాణి, విజయ తదితరులు ఉన్నారు.
– ఆర్కేపురం, జూలై 16

ఒంటి కాలుపై నిలబడి..

- నిరసన తెలిపిన మధ్యాహ్న భోజన కార్మికులు
- పెండింగ్ బిల్లులు చెల్లించాలి
- పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని డిమాండ్

కందుకూరులో ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

కందుకూరు, జూలై 16: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ కోరారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా మండల ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికులు రిలే నిరాహార దీక్షలకు దిగారు. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు నెలల నుంచి ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించే వరకు ఆందోళన చేస్తామని తెలిపారు. పెరిగిన కూరగాయాల ధరలకు అనుగుణంగా రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మాదిరిగా నెలకు రూ.10వేలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల మధ్యాహ్న భోజన కార్మికులు సంఘం కార్యదర్శి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రభావతి, శంకరమ్మ, అలివేలు, భారతమ్మ, మంజు, చంద్రకళ, మంగమ్మ, జంగమ్మ, అశ్విని, లలిత పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చంపాపేట, జూలై 16: లింగోజిగూడ డివిజన్ పరిధిలోని సరూర్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1979-80 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం డివిజన్ పరిధిలోని జ్యోతి యువజన సంఘం ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ గురువులు భాగ్యలక్ష్మి, సుధీర, పుల్లారెడ్డి, మోహనాచార్య, వెంకటేశ్వర శర్మను శాలువాతో సత్కరించి గజమాలతో సన్మానించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కిషన్‌రావు బోయినపల్లి, గట్టు రవికి పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టి.చిరంజీవి, చంద్రమోహన్, ఉదయ్, అనీల్‌కుమార్, రషీద్, యాబు, పి.కుమార్, భాగీరథి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర దివ్యాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ముత్తినేని వీరయ్య వర్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.అజీం, వ్యవస్థాపక అధ్యక్షుడు అంబటి రాజేందర్, జిల్లా అధ్యక్షుడు బండి చక్రపాణి, కోశాధికారులు సతీశ్, బత్తిని రాజు తదితరులు
– మలక్‌పేట, జూలై 16

నాణ్యతతో పనులు చేయాలి

ఆంధ్రకేసరి నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, జూలై 16: కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు ఉన్నా సహించేది లేదన్నారు. మంగళవారం డివిజన్‌లోని ఆంధ్రకేసరి నగర్ కాలనీలో పర్యటించారు. కాలనీలో జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రజలు, సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెత్త నిర్వహణలో సబ్బందికి సహకరించాలని కోరారు. దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రవిశంకర్, శ్రీనివాసులు, వెంకటేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బోనాలకు ప్రత్యేక ఏర్పాట్లు


ఆలయ కమిటీల ప్రతినిధులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మన్సూరాబాద్ కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జూలై 16: బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారి ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారి ఆలయాల్లో వసతులు కల్పన కోసం ప్రభుత్వ విడుదల చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఎల్బీనగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించారు. కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కార్యక్రమానికి హాజరై మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా అమ్మవారి దేవాలయాల ప్రతినిధులకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింభమైన బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతూరి శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి'

కందుకూరు, జూలై 16: రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని నేదునూరు, బాచుపల్లి గ్రామాల్లో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డితో కలిసి పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరు గ్యారంటీలపై ఆరా తీశారు. సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీతో పాటు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. డ్వాక్రా మహిళా సంఘాల వద్దకు వెళ్లి బ్యాంక్‌లు రుణాలు అందజేస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో కనీస వసతులు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. అన్ని వార్గల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్ బేగ్, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

మలక్‌పేట, జూలై 16: విద్యార్థి అదృశ్యమైన ఘటన సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సైదాబాద్‌కు చెందిన మహ్మద్ తారిఖ్ కుమారుడు మహ్మద్ ఆరిఫ్(11) విద్యార్థి. ఈనెల 15న సాయంత్రం బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి తెలిపారు. సరూర్‌నగర్ డివిజన్‌లోని చెరువు కట్టమీద కట్టమైసమ్మ దేవాలయం బోనాల పండుగ సందర్భంగా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, సీఐ సైదిరెడ్డి, నాయకులు మహేందర్‌యాదవ్, శంకర్‌యాదవ్, బేర బాలకిషన్, ధన్‌రాజ్‌గౌడ్, ఇమ్రాన్ అలీ, కల్యాణ్, సతోష్, చిన్న, అరుణ, సంగీత తదితరులు ఉన్నారు. *– ఆర్కేపురం, జూలై 16*

ఎల్బీనగర్ పరిధిలోని 11 డివిజన్లలో బోనాలు బోనాల ఉత్సవ కమిటీలకు మంగళవారం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి. చిత్రలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, బానోతు సుజాత నాయక్, కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, చింతల అరుణ సురేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి. *– చంపాపేట, జూలై 16*

TO WHOMSOEVER IT'S MAY CONCERN

Under the Instruction of my client **SHAIK NIHAL ALI** S/o. Shaik Anwar Ali, aged about: 30 years, Occupation: Business, R/o: H.No. 16-2-59/20, Malakpet, Akber Bagh, Hyderabad, Telangana Sate., issuing this notice which reads as under:

My clients states that he entered into Agreement of Sale of House bearing No. 17-1-380/E/22, on Plot No.22, Survey No.216/1 **and 216/2 admeasuring 321.16 Square Yards situated at Central Excise Colony, Saidabad, Hyderabad, Telagana state,** from **MOHAMMED ABDUL JABBAR** S/o. Mohammed Abdul Gaffar, aged about: 44 years, Occupation: Business, R/o: H.No. 16-2-867/A/2/1, Jeevanyar Jung Colony, and from **MOHAMMED ABDUL KALEEM** S/o. Mohammed Abdul Gaffar, aged about: 35 years, Occupation: Business, R/o: H.No. 16-2-867/A/2/1, Jeevanyar Jung Colony, Saidabad, Hyderabad, Telangana State, entered into Agreement of sale with respect to House bearing No.17-1-380/B, on Plot No.21, **Survey No.216/1, 216/2, and 216/5 admeasuring 262.42 Square Yards situated at Saidabad, Hyderabad, Telangana State,** and my client has paid huge amount as part of sale consideratoin to the above said persons.

If any person or persons having any claim or objections with respect to above said transactions may contact the under sign within (07) Seven days from the date of this notice and after (07) Seven days my client will register the sale deed and no complaints will be entertained.

Hence this notice

Contact No. 7416856431

Sd/- **SUHEL AL-DAYANI**
B.COM., LL.B, LL.M, Ph.D.
Notary Advocate
Appointed by Govt. of INDIA
Office at #18-2-39/11/B, AL DAYANI LAW FIRM Ghazimillath Colony, Chandrayangutta, Hyderabad-500005.
Cell: 9346010161.

IN THE COURT OF HON'BLE II-ADDL. DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: MEDCHAL
O.S. No. 102 OF 2023

Between:-
Barrenkabavi Ravinder Reddy ...Plaintiff
AND
Dr. B. Ratan Reddy & others ...Defendants

To

3. B.Ragavender Reddy S/o Late B. Yudham Reddy, Aged about: 37 years, Occ: Business, R/o Plot No.36, Phase-I, FCI Colony, Vanasthalipuram, Hyderabad-070.
4. B. Ashok Reddy S/o Late Chandra Reddy, Aged about: 64 years, Occ: Business, R/o H.No.13-136/A, Raghavendra Nagar Colony, Medchal Village & Municipality, Medchal-Malkajgiri District.
5. J. Vimala W/o J. Srinivas Reddy, D/o Late Chandra Reddy, Aged about: 70 years, Occ: Household, R/o Villa No.40, Palm Meadows, Kompally, Hyderabad.
6. Borra Suguna W/o Late B. Narendra Reddy, D/o Late Chandra Reddy, Aged about: 68 years, Occ: Household, R/o Plot No.38, Sai Maruthi Enclave, Chandanagar, Hyderabad – 500050.
7. Samala Sukanya W/o Late S. Harinath Reddy, D/o Late Chandra Reddy, aged about: 63 years, Occ: Household, R/o 1-1/127/7, Chowdharguda Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
8. K. Venkatram Reddy S/o Late Vasudev Reddy, Aged about: 47 years, Occ: Software Employe, R/o 5-83, Kompally Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District.
9. M/s Geofast Industries (India) Limited, Rep. by its Managing Director Rajbir Garg, GEO House, Plot No 21B, Block No 43, Auto Nagar, Hyderabad – 500070
10. M/s Rock Well Industries Ltd., Rep. by its Managing Director Ashok Kumar Gupta O/o 6-3-883/Z/A, 3rd Floor, Tejaswi Plaza, above Tanishq Showroom Panjagutta, Hyderabad-500082.
...Defendant No. 3 to 10

please take notice that the plaintiff has filed the above suit against you for declaration of title & perpetual injunction in respect of the suit schedule property and the same is posted for your appearance on **02-08-2024,** kindly make it convenient to appear either in person or through an advocate in the above said court at **10-30 A.M.** on the above-said date, as otherwise the matter will be decided in your absence.

// By order of Hon'ble court //
Sd/- **T. NARSIMHA REDDY**
ADVOCATE
H.No.42-593/3, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyderabad - 040. Cell: 9849373312